

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 34 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 04, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




## దేశాన్ని దోచుకుంటున్నారు..

# సమాజాన్ని శాసిస్తున్నారు



- కుల మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు
- పేదల హక్కులను కాలరాస్తున్నారు
- పరాయి సంస్థలను పనికట్టుకుని లాక్కుంటున్నారు
- ప్రజా సమస్యలపై పోరాడేటోళ్లను జైలుకు పంపిస్తున్నారు
- క్రిమినల్స్ కు రాజ్యాంగ పదవులు కట్టబెడుతున్నారు
- కీచకులు, రేపిస్టులు, హత్యా, అత్యాచార,కేసుల్లో నిందితులు ఊరట పొందుతున్నారు
- మూడు సంవత్సరాల్లో 33 కంపెనీలు స్థాపించిన అధాని
- బిజెపి పార్టీ అకౌంట్లో పదివేల కోట్లు ఎక్కడివి
- వ్యవసాయాన్నైనా,ఆడపిల్ల నైనా మనమే రక్షించుకోవాలి
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అనుబాంబు దాడి వల్ల జపాన్ నాశనం అవుతుంది అయినప్పటికీ అది కోలుకుంది కానీ భారతదేశంలో ఆర్ఎస్ఎస్ వల్ల దేశం మొత్తం నాశనం అయిపోతుంది కోల్పోవడం చాలా కష్టతరం అవుతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా ధ్వజమెత్తారు. బిజెపి సంస్థలుగా పనిచేస్తున్న ఈడీ సీబీఐ సంస్థల ద్వారా ప్రముఖ పారిశ్రామికవేత్తలను లొంగదీసుకునే క్రమంగా ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలను భయభ్రాంతులకు గురిచేసి వాళ్లపై దాడులు నిర్వహిస్తూ గతంలో పలు రాష్ట్రాలను కూల్చిన చరిత్ర బిజెపికి కల గన్నారు. రాజ్యాంగ సంస్థలతో రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేస్తున్న క్రమం తప్పకుండా భారత రాజ్యాంగంపై దాడులు చేయిస్తుందన్నారు. బిజెపితో జతకట్టే వారిని మాత్రం సలాం కొడుతూ గులాంగిరి చేసే స్థాయికి రాజకీయాలు దిగజారిపోయాయన్నారు. దేశంలో పేదవాడి

- మిగతా 2లో..







## కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తారని భావించాను: సభలో రేవంత్ రెడ్డి

కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడారన్న ముఖ్యమంత్రి

ఆయన చెప్పినందువల్లే నదీ జలాల అంశాన్ని చర్చకు పెట్టామని వెల్లడి

రెండేళ్లుగా కేసీఆర్ సభకు రాకపోవడం విచారకరమని వ్యాఖ్య

5



5

## రూ.35 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

కూకట్‌పల్లిలో కబ్జాదారుల నుంచి 3 వేల గజాల భూమిని కాపాడిన హైడ్రా

స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు

రెండు పార్కుల చుట్టూ ఫెన్సింగ్, బోర్డుల ఏర్పాటు

## తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది: పవన్ కల్యాణ్

పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్

రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న పవన్ కల్యాణ్

పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన

5





## గత రెండేళ్లలో 576 మంది మావోయిస్టులు సరెండర్

144 హైక్వాలిటీ ఆయుధాలు అప్పగింపు

డీజీపీ శివధర్ రెడ్డి

హైద్రాబాద్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)

గత రెండేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 576 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి 144 హైక్వాలిటీ ఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ తెలిపారు. సరెండర్ అయిన వారిలో 4 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు, 5 మంది స్టేట్ కమిటీ సభ్యులు సహా పలువురు కీలక స్థాయి మావోయిస్టు నాయకులు ఉన్నారని

- మిగతా 5లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# దేశాన్ని దోచుకుంటున్నారు.. సమాజాన్ని శాసిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

తరపున మాట్లాడేవారు దిక్కు లేకుండా పోతున్నారన్నారు. ఒకవైపు పౌర విమానయానంలోనికి విదేశీ కంపెనీలు జోరుగా పెట్టుబడులు పెడుతున్నాయని అదానీ ఒత్తిళ్లతోనే కేంద్రం కసరత్తు చేస్తుందని దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న టాటా ఇండిగో సంస్థలు పూర్తి న్యాయబద్ధమైన పోరాటాన్ని చేస్తున్నారన్నారు. ప్రజల మధ్య ప్రజాస్వామ్య వాదుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీ బృందం 12 ఏళ్లుగా దేశాన్ని దోచుకుంటూ పబ్బం కడుపుతోందన్నారు. బ్యాంకుల రుణాలను ఉన్నోడు ఎగ్గొడితే న్యాయంగా భావిస్తూ పేదోడు ఎగ్గొడితే నేరం కింద కేసులపాలు చేస్తూ జైల్లోకి పంపిస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాడేటోళ్లను జైలుకు పంపిస్తున్నారని క్రిమినల్స్ కు కీచకులకు నేరగాళ్లకు రేపిస్టులకు రాజ్యాంగబద్ధంగా పదవులను కట్టబెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు లాంటి నాయకుడు గంటకు కోట్ల రూపాయలు వెచ్చిస్తూ లాయర్లను పెట్టుకొని కేసులు మాఫీ చేయించుకుంటున్నాడని అంతటి సొమ్ము ఎక్కడికెళ్లి వచ్చిందంటూ నిలదీశారు. కుల్దీప్ సింగ్ సింగార్ కు విధించబడిన జీవిత ఖైదీ శిక్షను హైకోర్టు సస్పెండ్ చేయడం న్యాయస్థానాలకే మచ్చ లాంటిది అన్నారు. హత్య హచ్యతార కేసుల్లో రేపిస్టులకు నిందితులకు న్యాయస్థానాల్లో సులభంగా ఊరటలు లభిస్తున్నాయని అవన్నీ కేవలం బిజెపి నాయకుల పైరవీలు, బత్తిల్ల వల్ల మాత్రమే సాధ్యమవుతున్నాయన్నారు.

బిజెపి జాతీయ పార్టీ అకౌంట్లో పదివేల కోట్ల రూపాయలు ఎక్కడనుండి వచ్చాయన్నారు. దేశంలో ఈసీని అడ్డం పెట్టుకొని బిజెపి ప్రభుత్వంలోనికి వస్తుందని అది పలుమార్లు రుజువైనట్లుగా ఎన్నికలు జరిగిన విధానాన్ని జాతీయ ఎన్నికల కమిషన్ ఆన్లైన్లో పొందుపరిచిన వివరాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. కేవలం ఒక అదాని మూడేళ్లలో 33 కంపెనీలు స్థాపించడం వెనకాల ముమ్మాటికి ప్రధాని మోడీ హోమ్ మినిస్టర్ అమిత్ షా సహకారాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. దేశంలో ఇన్ని పెద్ద సంస్థలు స్థాపించిన ఏకైక పారిశ్రామికవేత్తగా అధాని అంతటి సొమ్మును ఎక్కడికెళ్లి పోగు చేస్తున్నారని వాటిని ఈడి సిబిఐ ఐటి సంస్థలు ఎందుకు పసిగట్టలేకపోతున్నాయన్నారు. దేశంలో ఆర్థిక విపత్తు సంభవించడానికి ప్రధానంగా అధాని మోడీల సహవాసమే కారణమన్నారు. అదాని పవర్ ప్లాంట్ కోసం జార?ండ్లో పర్యావరణ చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చేసింది అన్నారు. ప్రధాని బొగ్గు గనుల కోసం చత్తీస్ గడ్ లో అటవీ చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చిందన్నారు. అదానీ కోసం కొత్త వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారని తీవ్రంగా నిందించారు. అదానీ కోసం ఆరవలి కొండల నిర్వచనాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చేసింది అన్నారు. దానికోసం కేంద్ర ప్రభుత్వం అణు బిల్లును సంస్కరించారన్నారు. అదానీ కోసం బీహార్లో వెయ్యి ఎకరాల భూమిని కేవలం ఒక రూపాయికే కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టారన్నారు. ఆదానీకోసం కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయ నియమాలను మార్చేశారన్నారు. అదాని కోసం 50 వేల కోట్ల రూపాయల ఎల్ఐసి డబ్బును అప్పనంగా పంచారన్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే మూడు సంవత్సరాల కాలంలోనే లక్షల కోట్లను దోచుకుంటూ ధ్వంసం చేసే వ్యాపారాలను కేవలం మూడు సంవత్సరాలలో 33 వ్యాపార సంస్థలను వేగవంతంగా నిర్మాణం చేసుకొనుటకు అదానికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల ఆకలి చావులను నిరుద్యోగ యువతను ఏమాత్రం పట్టించుకోకుండా క్షేత్రస్థాయిలో పడిపోతున్న రూపాయిని రక్షించడంలో మాత్రం పట్టింపు లేకుండా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నందున దరిద్రమైన పరిస్థితి దేశంలో దాపురించడం భారతదేశాన్ని నిరుపేద దేశంగా అప్పుల దేశంగా తయారు చేసిందన్నారు. అదాని అంబానీ లలిత్ మోడీ విజయ్ మాల్యా ఇలా చెప్పుకుంటూ పోతే గుజరాత్ పారిశ్రామికవేత్తలంతా దేశాన్ని దోచుకోవడంలో తనమునకలైపోతుండగా సామాన్యుల ఉసురు పోసుకుంటూ ఇతర పారిశ్రమలను ఐటి, ఈడి దాడుల పేరున బెదిరింపులకు పాల్పడి కూల్చివేస్తూ బిజెపి అనుబంధ వ్యాపారస్తులకు కట్టబెడుతూ దేశ సంపదను దేశ ఉనికిని దేశ ఆర్థిక సంస్కరణలను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారన్నారు. ఇరాన్ లాంటి దేశంలో కరెన్సీ విలువ పడిపోతే లక్షల కొద్ది ప్రజలు రోడ్ల మీదికి వచ్చి ఆందోళన చేస్తూ రూపాయి విలువను కాపాడుకునే క్రమంలో నిర్విరామం లేకుండా పోరాటాలు చేస్తూ ఉంటే భారతదేశంలో మాత్రం క్షేత్రస్థాయిలో, రికార్డు స్థాయిలో పడిపోతున్న రూపాయి విలువకు భారతదేశ భక్తులు బిజెపి సన్నిహితులు మంచి విషయంగా నమ్ముతున్నారే తప్ప దేశాన్ని ముంచుతున్నారని దేశాన్ని ఆగంపాలు చేస్తున్నారని దేశాన్ని దివాలా తీస్తున్నారని దేశాన్ని అప్పులపాలు చేస్తున్నారని దేశాన్ని దోచుకుంటున్నారని మాత్రం ఎక్కడ రవ్వంత ఉద్యమాలను కూడా తలపెట్టలేకపోతున్నారని తీవ్రంగా విమర్శించారు. మరోవైపు ఆర్ఎస్ఎస్ ను ఉగ్రసంస్త ఆల్కైదాతో పోలుస్తూ కాంగ్రెస్ ఎంపీ మణికంఠ ఠాగూర్ చేసిన తీవ్రవాక్యాలు దేశంలో సంచలనం రేపాయని ఆర్ఎస్ఎస్ సంస్థ దేశం పట్ల విద్వేషాన్ని వ్యాప్తి చేసే సంస్థగా గుర్తింపు పొందినట్లుగా ఎంపీ వాక్యానించడం పూర్తిగా సమర్థించారు. ఆర్ఎస్ఎస్ సంస్థ ఆల్కైదా లాంటిదని దాని నుంచి నేర్చుకోవడానికి ఏమీ లేదంటూ ఎంపీ మాట్లాడిన మాటలను పూర్తిగా సమర్థించారు. దేశంలో జరుగుతున్న ఆర్థిక విపత్తును నియంత్రించుకో గలుగకపోతే దేశ ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో ఎంతో వేదన పడాల్సి వస్తుందన్నారు. దేశంలో పలు రాష్ట్రాల్లో విచ్చలవిరిగా నిర్మించబడుతున్న నూతన వ్యాపారాలపై బిజెపి ఎందుకు మౌనంగా ఉంటుందని సూటిగా నిలదీశారు. ప్రజలను చంపుతూ వేల ఎకరాల భూములను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడంలో కేంద్ర ప్రభుత్వం వైఖరి ఏమిటో తెలియదు గానీ దేశ ఆర్థిక మాన్యాన్ని మాత్రం దోచుకోవడంలో చట్టాలను న్యాయస్థానాలను పూర్తిగా విస్మరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పరిపాలనను కొనసాగిస్తూ దేశ సంపదను దోచుకుంటున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రతి రాష్ట్రంలో కొత్త చట్టాలను తీసుకువస్తూ రాష్ట్ర ఆర్థిక మాన్యాలను దోసి వేయడమే కాకుండా పేద ప్రజలకు సంబంధించిన కార్మిక చట్టాలలో కూడా వ్యాపారవేత్తలకు అనుగునమైన విధానాలను ప్రవేశపెట్టిస్తూ ప్రతి రాష్ట్రంలోని ఆర్థిక సంపదను దోచుకుంటూ పేద ప్రజలను కార్మికులను నిలువునా ముంచేస్తున్నారన్నారు. దేశ ఆర్థిక సంపదను కాపాడుకోవడం కోసం సుప్రీంకోర్టు లాంటి న్యాయస్థానాలు కూడా పనిచేయలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం బెదిరింపులు కేంద్ర ప్రభుత్వ ఒత్తిల్లు కేంద్ర ప్రభుత్వ సన్నిహిత వ్యాపారస్తుల ఆర్థిక లావాదేవీలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. దేశంలో సమానత్వం ఆర్థిక భద్రత ఆహార భద్రత ఆకలి భద్రత లాంటివి సమపాలుగా దేశ ప్రజలకు అందించబడగలిగినప్పుడే దేశంలో కొనసాగుతున్న ఆర్థిక భారం, అప్పుల భారం, తగ్గుముఖం పడుతుందని లేదంటే దేశ సంపద అంతా వ్యాపారస్తుల చేతిలో ఇరుక్కుపోయి దివాలా తీయబడుతుందని సూటిగా గుర్తు చేశారు. ప్రశ్నించలేని ప్రజలు ప్రశ్నించలేని మేధావులు ప్రశ్నించలేని నాయకులు ఉన్నంతకాలం ప్రభుత్వాల ఆగడాలు ప్రభుత్వాలు బెదిరింపులు ప్రజల్ని దేశాన్ని నాశనం చేస్తూనే ఉంటాయన్నారు.

## రెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ స్లీవమ్మ డీసీసీ బ్యాంక్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు



**ఐనవోలు (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం రెడ్డిపాలెం గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన సందర్భంగా తానుగుండ్ల స్లీవమ్మ , డీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎం. రవీందర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్లీవమ్మ రవీందర్ రావు గారికి శాలువా కప్పి పూలగుచ్చం అందజేశారు. ప్రతిస్పందనగా రవీందర్ రావు కూడా స్లీవమ్మ గారిని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. తర్వాత మాట్లాడుతూ రెడ్డిపాలెం గ్రామ అభివృద్ధికి పూర్తి స్థాయి సహకారం అందిస్తానని రవీందర్ రావు హామీ ఇచ్చారు.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలతో నివాళులు




**వరంగల్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్యకు ఆద్యురాలైన సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎస్.డి.ఎల్.సి.ఈ ప్రాంగణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ, అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ మహిళలందరికీ చదువు అనే ఆయుధాన్ని అందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల విద్య కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే పోరాటం వల్లనే నేడు మహిళలు రాజకీయ, ఆర్థిక, విద్యా, వ్యాపార రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. సమాజ మార్పుకు ఆమె చేసిన కృషి నేటి తరాలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు మోజేష్‌తో పాటు సుఖేష్, రాకేష్, రావణ్, మహేష్, వరుణ్ తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులర్పించారు.

## టెక్నీకల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షల షెడ్యూల్ విడుదల



-000-

I am to inform you that the Technical Certificate Course Drawing / Tailoring & Embroidery (TCC Lower & Higher Grades) Examinations is scheduled to conduct in the month of January -2026 from 10-01-2026 to 13-01-2026.

As per the proposal submitted vide reference, the following schools are constituted as examination centers.

| Sl No | center code | center name | Trade code | Allotted candidates | capacity |
|---|---|---|---|---|---|
| 1 | 1201 | GOVT. (GIRLS) HIGH SCHOOL, LASHKARBAZAR, BESIDE COLLEGE OF TEACHER EDU HANAMKONDA. | 41 | 241 | 250 |
| 2 | 1202 | GOVT. PRACTICING HIGH SCHOOL, LASHKARBAZAR, HANUMAKONDA | 41 | 240 | 250 |
| 3 | 1203 | GOVT. HIGH SCHOOL,(GIRLS) PETROL PUMP NEAR KUMARPALLY MARKET HANUMAKONDA MDL. | 42 | 149 | 180 |
| 4 | 1204 | GOVT HIGH SCHOOL, MARKAJI NEAR KUMARPALLI MARKET, HANUMAKONDA. | 81 | 122 | 210 |
| 5 | 1204 | GOVT HIGH SCHOOL, MARKAJI NEAR KUMARPALLI MARKET, HANUMAKONDA. | 82 | 53 | 23 |

In this connection, I am to inform you that the above Examination Centers were approved to conduct Technical Certificate Course Drawing / Tailoring & Embroidery (TCC Lower & Higher Grades) Examinations. Ensure sufficient accommodation with all facilities is available in the proposed

**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

టెక్నీకల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షలు%-%2026కు సంబంధించిన షెడ్యూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం విడుదల చేసింది. ఈ పరీక్షలు జనవరి 10 నుంచి జనవరి 13, 2026 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అధికారిక ప్రకటన ప్రకారం, పరీక్షలు ప్రతిరోజూ రెండు విడతలుగా జరుగుతాయి. ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.30 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించనున్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధికారిక వెబ్‌సైట్ అయిన %ఒఒఒ.ఎంఎ్‌.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.అఅ% ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందే కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం అని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారులు వెల్లడించారు.

## సావిత్రిబాయి పూలే జీవితం భావి తరాలకు ఆదర్శం

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**




స్త్రీ విద్యకు ఆద్యురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితం భావి తరాలకు శాశ్వత ఆదర్శమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని కేవీపీఎస్ హనుమకొండ సౌత్ మండలం 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలేనగర్ మెయిన్ కూడలిలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం, సేవలను స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ, 1831 జనవరి 3న నయాగాం (ప్రస్తుత మహారాష్ట్ర సతారా జిల్లా)లో జన్మించిన సావిత్రిబాయి పూలే, 1897 మార్చి 10న బ్రిటిష్ ఇండియాలోని పుణేలో పరమపదించేవరకు వెనుకబడిన, అణగారిన కులాల విద్యా వికాసం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే మార్గదర్శకత్వంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా, సేవకురాలిగా నిలిచారని కొనియాడారు. 1848 జనవరి 1న దేశంలోనే తొలి మహిళా పాఠశాలను స్థాపించి, శూద్రులు, అస్పృశ్యులకు విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. స్త్రీలకు, కింది కులాల వారికి చదువు నిషేధంగా ఉన్న కాలంలో, పాఠశాలకు వెళ్లే క్రమంలో ఆమెపై బురద, పేడ, రాళ్లతో దాడులు చేసినా, అదనపు దుస్తులు సంచిలో పెట్టుకుని అవమానాలను భరిస్తూ విద్యను కొనసాగించారన్నారు. ఈ అనుభవాలే ఆమెను మహిళల విద్య, సమాజ సంస్కరణ కోసం మరింత పోరాటానికి ప్రేరేపించాయని తెలిపారు. సత్యశోధక్ వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని, ప్లేగు వ్యాధి బాధితులకు సేవ చేస్తూ చివరకు అదే వ్యాధితో ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నేటి సమాజంలో కూడా కులం, మతం, మహిళలపై అత్యాచారాలు, దాడులు, కుల బహిష్కరణలు, వివక్షలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, మహిళల స్వేచ్ఛ, సమానత్వం, భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను కాపాడేందుకు ప్రభుత్వాలు బాధ్యతగా చర్యలు తీసుకోవాలని మంద సంపత్ డిమాండ్ చేశారు. మహిళలు, మైనర్ బాలికలపై జరిగే దాడులను అరికట్టేందుకు విద్య ద్వారా చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రజలను రాజకీయంగా చైతన్యవంతుల్ని చేస్తూ నిరంతర ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొల్లారం సంపత్, ఆలకుంట మల్లయ్య, ఎస్.కె. లతీఫ్, చెరుపెల్లి కుమారస్వామి, దాసరి నరేష్, హరికృష్ణతో పాటు కేవీపీఎస్ 31వ డివిజన్ అధ్యక్ష%-%కార్యదర్శులు గుర్రం రమేష్, నేతగాని భారతి, అఖిల, ఎండి రజియా, బొమ్మెర కల్పన, ఎస్.కె. అమీరా, సరిత, శ్రీవాణి, మర్రి లక్ష్మి, ఎండీ మైబెల్లి, కప్పల కుమారస్వామి, దామెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు

**జనగామ జిల్లా, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**




దేవరుప్పుల మండలం మన్‌పహాడ్-గొల్లపల్లి కొత్త బ్రిడ్జి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో చోరీ ఘటన కలకలం రేపింది. జనవరి 01 (గురువారం) సాయంత్రం పొలాలను దున్నిన అనంతరం ట్రాక్టర్ డ్రైవర్లు వాహనాలను పొలాల్లోనే ఉంచి ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం మళ్లీ పొలాలకు చేరుకున్న డ్రైవర్లు ట్రాక్టర్లను చూసి అవాక్కయ్యారు. పరిశీలించగా ట్రాక్టర్లలోని బ్యాటరీలు కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. ఒకటి కాదు, రెండు కాదుఏకంగా ఐదు ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు వెల్లడైంది. ఈ ఘటనతో రైతులు, ట్రాక్టర్ యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో పొలాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని, పోలీసుల గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# రోడ్డు ఆక్రమణలపై కాజీపేట ట్రాఫిక్ పోలీసుల నజరు






**వడ్డేపల్లి చర్చ్ నుంచి గోకుల్ జంక్షన్ వరకు ప్రత్యేక డ్రైవ్..**
**ఆక్రమణలు తొలగింపు**

**వరంగల్, 3 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రైసిటీలో రోడ్డు ఆక్రమణలు రోజురోజుకూ పెరిగిపోతుండటంతో రహదారులు ఇరుకుగా మారి, నిత్యం ట్రాఫిక్ అంతరాయాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన కాజీపేట ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో వడ్డేపల్లి చర్చ్ నుంచి గోకుల్ జంక్షన్ వరకు రోడ్డుపై ఉన్న అక్రమ ఆక్రమణలను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగించారు. ఈ చర్యలు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పర్యవేక్షణలో చేపట్టారు. అదనపు డీసీపీ ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు, మున్సిపల్ శాఖ, డీఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో రోడ్డుపైకి దాటి ఏర్పాటు చేసిన సైన్‌బోర్డులు, అక్రమ షెడ్లు తొలగించారు. నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్డు విస్తరణ అవసరం ఉన్నప్పటికీ, షాపుల ముందుభాగాల్లో రేకుల షెడ్లు, రోడ్డుపైనే బోర్డులు పెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా ఈ మార్గంలో వాహన రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ "రోడ్డు ఆక్రమణలను ఇకపై ఏమాత్రం సహించం. వ్యాపారులు రోడ్లను ఇరుకుగా మార్చే చర్యలను వెంటనే మానుకోవాలి. ఆక్రమణల వల్లే ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఇకపై రెగ్యులర్ చెక్స్ నిర్వహించి అక్రమాలను తొలగిస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్నతో పాటు ఎస్సైలు శ్రవణ్, కనకచంద్రము, ట్రాఫిక్ సిబ్బంది, మున్సిపల్ శాఖ, డీఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ట్రాఫిక్ క్లియరెన్స్‌తో ప్రయాణికులకు ఉపశమనం కలగనుందని పోలీసులు తెలిపారు.

## హసన్‌పర్తి మండల ఉప సర్పంచుల ఫోరం కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు



**హన్మకొండ, జనవరి 3, 2025(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని గ్రామపంచాయతీల ఉప సర్పంచులు ఏకమై మండల స్థాయి ఉప సర్పంచుల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెలపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీల ఉప సర్పంచులు పాల్గొని, ఉప సర్పంచుల సమస్యలు, గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం మండల ఉప సర్పంచుల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షునిగా సుధనపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఆళ్ల దేవేందర్ ను ఎంపిక చేశారు. అలాగే ఉపాధ్యక్షునిగా మల్లారెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఒంటెల కుమారస్వామి, కార్యదర్శిగా హెచ్.సి.ఎన్ తండ గ్రామ ఉప సర్పంచ్ నునావత్ అనిల్ నాయక్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, మండలంలో గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ఉప సర్పంచుల ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గ్రామ స్థాయి సమస్యలను సమిష్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. కమిటీ ఏర్పాటు ప్రక్రియకు సహకరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కేఆర్ దిలీప్ రాజుకి, వర్ధన్నపేట యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కి, అలాగే ఈ ప్రక్రియలో భాగస్వాములైన 9 గ్రామాల ఉప సర్పంచులకు నూతన కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ కార్యదర్శి ఆ గ్రామపంచాయతీ పరిధిలోనే ఉండాలని చెపుతున్న జీవో...!

**సమయపాలన పాటిస్తున్నారా**
**గ్రామపంచాయతీ సిబ్బందికి విధులు ఇక కఠినం**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు గ్రామపంచాయతీకి రావాలి అదేవిధంగా డిఎస్ఆర్ డైలీ శానిటేషన్ రిపోర్ట్ కార్యదర్శి ఫోన్ నుండి పెట్టాలి. గ్రామపంచాయతీ సిబ్బందితో రోడ్లు విడిపించాలి, చెత్త ఎత్తించాలి, ట్యాంకీలు వారానికి ఒకసారి శు భ్రపరచాలి. పంచాయతీ కార్యదర్శులకు



(iv) గ్రామములో మొక్కల పెంపకమును చేపట్టవలెను మరియు పచ్చదనమును కప్పివేయవలెను;
(v) గ్రామ పంచాయతీ సమర్థవంతంగా పని చేయు ప్రయోజనం కొరకు సర్పంచ్ గ్రామంలో నివశించి, తరచుగా గ్రామ పంచాయతీని సందర్శించవలెను;
(vi) విధులను నిర్వర్తించుటలో సర్పంచు విఫలమైనపుడు, అతని తొలగించవచ్చును;
(vii) నిర్దిష్ట కాలావధిలో గ్రామ పంచాయతీ లెక్కలను ఆడిటు చేయించుటలో విఫలమైనపుడు, సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి లను పదవి నుండి తొలగించబడినట్లుగా భావించవలెను.

3. పంచాయతీ కార్యదర్శి విధులు మరియు బాధ్యతలు:
(i) పంచాయతీ కార్యదర్శి గ్రామంలో నివశించవలెను;
(ii) గ్రామ పంచాయతీ సమావేశమును జరుపవలసిన తేదీని సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు తెలియపరచవలెను;
(iii) పంచాయతీ కార్యదర్శి, మామూలుగా గ్రామ సభ, గ్రామ పంచాయతీ లేక దాని ఏదైనా కమిటీ సమావేశములకు హాజరు కావలెను, దానిలో జరిగే చర్చలలో పాల్గొనుటకు అతనికి హక్కు ఉండును మరియు గ్రామపంచాయతీ కమిటీ యొక్క తీర్మానములను అమలుపరచుటకు బాధ్యత వహించవలెను;
(iv) పారిశుధ్యము, విధి దీపాలు (స్ట్రీట్ లైట్లు) నిర్వహణ, గ్రామం లోపల మరియు చుట్టు ప్రక్కల స్థానిక అవసరాల ప్రకారం మొక్కలను నాటునట్లుగాను మరియు వాటిలో ఎనభై ఐదు శాతం బతికి ఉండునట్లు చూడవలెను, మూతబడిన పనికిరాని (ఉపయోగించని) పాతబావులు, బోర్ బావులు మరియు గుంతలను పూడ్చి వేయుటకు చర్యలు తీసుకొనుట;
(v) గ్రామ పంచాయతీ రికార్డులన్నింటికి అతను సంరక్షకునిగా ఉండవలెను మరియు రికార్డులన్నింటిని నిర్వహించి కంప్యూటీకరణ చేయవలెను మరియు వారాంతము చివర వాటిని పంచాయతీరాజ్ వెబ్ సైటులో ఉంచవలెను, తన విధి నిర్వహణలో వైఫల్యము చెందినచో, సంబంధిత నియమముల క్రింద అతడు క్రమ శిక్షణా చర్యకు పాత్రుడగును.

4. గ్రామాభివృద్ధిలో స్ఫూర్తి కలిగిన విశ్రాంత ఉద్యోగి లేక అనుభవముకల వయో వృద్ధుడైన ఒక వ్యక్తిని, స్వయం సహాయక గ్రూపు గ్రామ వ్యవస్థ అధ్యక్షుడు ఒకరిని మరియు గ్రామ పంచాయతీకి దాత అయిన ఒకరిని విహితపరచిన రీతిలో కో-ఆప్ట్ చేయవలెను. వారు

11

ఇచ్చినటువంటి 38 జీవో ప్రకారం పంచాయతీ కార్యదర్శులు పనిచేసే గ్రామంలోనే నివాసం ఉండాలి.ఉదయం ఎనిమిది గంటలకే గ్రామపంచాయతీకి వచ్చి విధులు నిర్వహించాలి....

## వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గం దోమ మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు సమావేశం..

**ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని దోమ మండలంలో గ్రామ స్థాయి నుండి పటిష్ఠంగా నిర్మిద్దాం,**
**కోదాడలో జరిగిన కర్ల రాజేష్ దళితుడి లాకప్ డెత్ కి కారకులైన ఎస్సై నీ, సస్పెండ్ చెయ్యాలి..**
**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ**



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

వికారాబాద్ జిల్లా దోమ మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు బందయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ మరియు ఉప కులాల, సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మరియు, దోమ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను పూర్తి స్థాయిలో నిర్మాణం చేసుకొందాం అని పిలుపునిచ్చారు. దేశంలో దళితులపై దాడులు, వివక్షత, ప్రేమ హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నయి అన్నారు. కోదాడలో కర్ల రాజేష్ అనే దళితుడినీ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ లేకుండా నిర్బంధించి, చిత్ర హింసలకు గురిచేసి రాజేష్ లాకప్ డెత్ కి ( మరణానికి ) కారకులైన ఎస్సై నీ వెంటనే సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నత అధికారులు కర్ల రాజేష్ మరణానికి ప్రధాన కారణం అయిన ఎస్సై నీ కాపాడే ప్రయత్నం చేస్తున్నరని స్పష్టంగా అర్థమవుతుంది, లాకప్ డెత్ జరిగి 50 రోజులు గడుస్తున్న రాజేష్ లాకప్ డెత్ కి ప్రధాన కారణం ఎస్ఐ అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, రాష్ట్ర డీజీపీ నీ కూడా కలిసినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ లాకప్ డెత్ కేసులపై పెద్ద ఎత్తున త్వరలో ఉద్యమానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పిలుపు ఉంటుందని అన్నారు. గ్రామాల్లో దండోరా ఉద్యమాన్ని పటిష్ఠంగా నిర్మిద్దాం అన్నారు దండోర ఉద్యమం మాదిగ ఉప కులాలకు సబ్బండ వర్గాల ప్రజలకు కొండంత అండనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆర్, బంద్యయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉప అధ్యక్షడు బొంపల్లి వెంకటేష్ మాదిగ, కిష్టయ్య మాదిగ, నర్సింలు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, మోగులయ్య మదిగ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తారని భావించాను: సభలో రేవంత్ రెడ్డి**
**కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడారన్న ముఖ్యమంత్రి**
**ఆయన చెప్పినందువల్లే నదీ జలాల అంశాన్ని చర్చకు పెట్టామని వెల్లడి**
**రెండేళ్లుగా కేసీఆర్ సభకు రాకపోవడం విచారకరమని వ్యాఖ్య**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడితే, ఆయన సభకు వచ్చి రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు ఇస్తారని భావించానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చకు పెట్టామని, కానీ ఆయన మాత్రం సభకు రాలేదని అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. కృష్ణా నది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరిగిందని తెలిపారు. అందుకే అనుభవం కలిగిన నాయకుడిగా కేసీఆర్ సభకు వచ్చి సలహాలు, సూచనలు చేస్తారని భావించానని అన్నారు. బయట సభల్లో, కార్యాలయాల్లో మాట్లాడే మాటల కంటే అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవడం విచారకరమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ నేతలు అవమానించినా కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకపోతే అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే కేసీఆర్ అని గుర్తుచేశారు. కానీ ఆయనకు చట్టసభలంటే చిన్నచూపు అని విమర్శించారు.

## రూ.35.19 కోట్లతో కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థాన అభివృద్ధికి శంకుస్థాపన

**'నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న'**
**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**





**జగిత్యాల జిల్లా, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం జగిత్యాల జిల్లా లోని ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయ స్వామి టెంపుల్ ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిధులు రూ.35.19 కోట్లు వ్యయం చేసి, భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండపం నిర్మాణాలకు పవన్ కళ్యాణ్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ు "కొండగట్టు ఆంజన్న అంటే నాకు ఎంతో సెంటిమెంట్. ఒక ప్రమాదం నుంచి బయటపడి జీవితం మళ్లీ దొరికిందంటే అది అంజన్న ఆశీస్సుల వల్లే. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది" అని భావోద్వేగంగా అన్నారు. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి తాను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. అలాగే, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని హామీ ఇచ్చారు. గతంలో దర్శనానికి వచ్చినప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం అవసరమని తాను కోరిన విషయాన్ని గుర్తు చేస్తూ, టీటీడీ సభ్యులు, తెలంగాణ నాయకుల సమష్టి కృషితో ఇవన్నీ కార్యరూపం దాల్చాయని తెలిపారు. భవిష్యత్తులో కొండగట్టు గిరి ప్రదక్షిణ అంశానికీ పూర్తి సహాయం అందిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "రేవంత్ రెడ్డిపూర్తిగా సహకరిస్తున్నారు. ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఎల్లప్పుడూ ఉండాలి" అని అన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధితో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని, ఈ పనులు పూర్తయితే ఆలయ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు.

## కాందారి ఎల్లమ్మకు నివాళులర్పించిన హరిజన మత్స పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు

**కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన హరిజన మత్స పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఆంజనేయులు కాందారి మాతృమూర్తి కీ.శే. కాందారి ఎల్లమ్మ శనివారం ఉదయం పరమాపదించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంఘ సభ్యులు, మిత్రులు, గ్రామ ప్రముఖులు వారి స్వగృహానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మడిపల్లి హరిజన మత్స పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి సంద్ర రంజిత్, ఉపాధ్యక్షులు బందెల చిన్నక్క, డైరెక్టర్లు కళ్లిపెల్లి రాజు (పాప), బూర సురేందర్, కాందారి కొమురయ్య, చిట్యాల సుగుణ, చిట్యాల బాల శౌరి (కిషన్), కాందారి విద్యాసాగర్ తదితరులు ఆంజనేయులు కాందారిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే సంఘ సభ్యులు, మిత్రులు ముక్తేశ్వర్, గొనెల రాజు, హరి తదితరులు కార్యక్రమంలో పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. కీ.శే. ఎల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ నివాళుల కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాందారి విద్యాసాగర్, కాందారి శ్రీరాములు, కాకర్ల రమాదేవి సాంబరాజు, కాకర్ల లక్ష్మి కనుకరాజు, కాకర్ల ఐలయ్య, బందెల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, మడిపల్లి గ్రామ 9వ వార్డు మెంబర్ కాందారి కళ్యాణి శ్రీరాములు తల్లి ఎల్లమ్మ మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బండి రజని కుమార్, మడిపల్లి సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఆకుల ఇంద్రయ్య, 5వ వార్డు మెంబర్ జక్కుల శ్రావణ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరై కుటుంబానికి అండగా నిలిచారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కన్నూర్ గ్రామంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమ పరిశీలన






### హ్యాండ్ హెల్డ్ మొబైల్ ఎక్స్‌రే స్క్రీనింగ్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి అప్పయ్య

**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

డాక్టర్ ఏ. అప్పయ్య, హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భీంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని కన్నూర్ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హ్యాండ్ హెల్డ్ మొబైల్ ఎక్స్‌రే మిషన్ ద్వారా స్క్రీనింగ్, ఎక్స్‌రే పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం దేశవ్యాప్తంగా జూన్ రెండవ తేదీ నుంచి ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలులో ఉందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో టీబీ సోకే అవకాశం ఉన్న 1,98,000 మంది వల్నరబుల్ పాపులేషన్‌ను స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,67,700 మందికి (84శాతం) స్క్రీనింగ్ పూర్తయిందన్నారు. అలాగే 62,250 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. ఇటీవల భారత ప్రభుత్వం ద్వారా జిల్లాకు పోర్టబుల్ మొబైల్ ఎక్స్‌రే మిషన్ అందించడంతో, పిహెచ్‌సీ వారీగా షెడ్యూల్ రూపొందించి గ్రామాలకే వెళ్లి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు కన్నూర్ గ్రామంలో 84 ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డయాబెటిస్, బీపీ ఉన్నవారు, 60 సంవత్సరాలు పైబడినవారు, గతంలో టీబీ వచ్చి ఐదేళ్లు పూర్తైనవారు, టీబీ కాంటాక్ట్స్, అలాగే టీబీ లక్షణాలు కనిపిస్తున్నవారు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోకి వచ్చిన 108 అంబులెన్స్‌ను గమనించిన జిల్లా వైద్యాధికారి కారణం తెలుసుకొని, హైపోగ్లైసీమియాతో బాధపడుతున్న లింగంపల్లి వరలక్ష్మి గారిని పరిశీలించి, 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం కమలాపూర్ మండలంలోని శనిగరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించి, అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. అలాగే అవుట్‌రీచ్ ఇమ్యునైజేషన్ సెషన్‌ను కూడా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పద్మశ్రీ, పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ సంయుక్త, డాక్టర్ రేణుక, రేడియోగ్రాఫర్లు మహేష్, భాస్కర్, సూపర్వైజర్ కనకలక్ష్మి, ఏఎన్ఎం రజిత, హెల్త్ అసిస్టెంట్లు ప్రభాకర్, గోవర్ధన్, శివశంకర్, సురేందర్, బాబు, టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్, 108 సిబ్బంది ఈఎంఎటి శ్రీనివాస్, సిస్టర్లు, డ్రైవర్ హేమ, ఆశా కార్యకర్తలు, కన్నూర్ గ్రామ సర్పంచ్, శనిగరం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాజు, ఉప సర్పంచ్ బండెళ్ళ భరత్ కుమార్, పంచాయతీ సెక్రటరీ ప్రవల్లిక, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

### ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్



**హన్మకొండ, 3 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలో వివిధ ఆటో కార్మిక సంఘాల నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రెండేళ్లు గడిచినా అమలు చేయకపోవడమే కాకుండా, వాటి అమలుకు డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో సంఘాల నాయకులను అరెస్టు చేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల ఆటో డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామని ప్రకటించిన రూ.12 వేల నగదు సాయాన్ని ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందని విమర్శించారు. రోజువారీ ఆదాయం పడిపోవడంతో కుటుంబాలను పోషించలేని పరిస్థితుల్లో వందలాది మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్న ఆటో డ్రైవర్లను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని రేణుకుంట్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన ఆటో డ్రైవర్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసనలో అరెస్టైన వారిలో తాళ్ల మధు, ఆరెపల్లి స్వామి, మట్టెడ స్వామి, గాజుల రాజు తదితరులు పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

### ఎర్రబెల్లి దయాకర్ రావు, చల్లా ధర్మారెడ్డి





**పరకాల, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో పరకాల పట్టణ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ చేసిన సేవలను ప్రజలకు స్పష్టంగా గుర్తుచేయాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జరిగిన మోసాలను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ శ్రేణుల మధ్య ఐక్యత, క్రమశిక్షణ ఉంటే పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్వేది రథ శకలాల నిమజ్జనం

### మరోమారు వాయిదా వేసిన దేవాదాయశాఖ

అమరావతి,జనవరి3 (జై భీమ్ న్యూస్): బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి రథం దహనమైన సంగతి తెలిసిందే. ఆ రథం స్థానంలో కొత్త రథాన్ని అంతర్వేది దేవస్థానం ఏర్పాటు చేసింది. పాత రథాన్ని ఆగమశాస్త్ర విధానాలు, నిబంధనలకు లోబడి నిమజ్జనం చేసే కార్యక్రమంపై ఇటీవలే దేవాదాయ శాఖ కార్యాచరణ ప్రకటించింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు రథ శకలాల నిమజ్జనం చేయాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఆగమశాస్త్ర నిబంధనలు, మూహూర్తాలపై చర్చించిన అనంతరం దేవాదాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. మరింత విస్తృత చర్చల అనంతరం... పూర్తి స్థాయి ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం అభిప్రాయాలు సేకరించి రథ శకలాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించింది.

## అణగారిన వర్గాల చదువుల తల్లి సావిత్రిబాయి పూలే - జోరిక రమేష్



**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

అణగారిన వర్గాల చదువుల తల్లిగా, మహిళా విద్యకు మార్గదర్శిగా నిలిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి జీవితాంతం అంకితమైన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని గట్టిగా నమ్మి, ఆ దిశగా తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో సీనియర్ నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నయీముద్దీన్, బుద్దె వెంకన్న, మహమూద్ గౌస్ ఖాన్, సౌరం రఘు, సంపతి రఘు, తక్కళ్లపల్లి వినీల్ రావు, సూరసి మహేష్, దరిగి రమేష్, గద్దెపాటి సాయి కుమార్, సల్మాన్, అల్తాఫ్ తదితరులు పాల్గొని ఆమె సేవలను స్మరించుకున్నారు.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలతో నివాళులు

**వరంగల్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**




భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్యకు ఆద్యురాలైన సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎస్.డి.ఎల్.సి.ఈ ప్రాంగణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ, అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ మహిళలందరికీ చదువు అనే ఆయుధాన్ని అందించిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల విద్య కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే పోరాటం వల్లనే నేడు మహిళలు రాజకీయ, ఆర్థిక, విద్యా, వ్యాపార రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. సమాజ మార్పుకు ఆమె చేసిన కృషి నేటి తరాలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు మోజేష్‌తో పాటు సుఖేష్, రాకేష్, రావణ్, మహేష్, వరుణ్ తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులర్పించారు.

## ఆటో డ్రైవర్ల అరెస్టు అప్రజాస్వామికం దాస్యం వినయ్ భాస్కర్






**హన్మకొండ, 3 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వాటి సాధన కోసం ఉద్యమిస్తున్న ఆటో సంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా విమర్శించారు. ఆయన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల హామీల అమలుకు రెండేళ్లు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమైపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల జీవనోపాధి మరింత కష్టతరంగా మారిందని, ఈ పరిస్థితులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని దుయ్యబట్టారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఇస్తామని ప్రకటించిన రూ.12,000 నగదు సాయం హామీని ప్రభుత్వం మరిచిందని విమర్శించారు. రోజువారీ ఆదాయం తగ్గిపోవడంతో కుటుంబాలను పోషించలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఈ దుస్థితిలో వందలాది మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న వార్తలు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను విస్మరించి, శాంతియుతంగా తమ డిమాండ్ల కోసం పోరాడుతున్న ఆటో డ్రైవర్లను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందస్తు అరెస్టు చేసిన ఆటో డ్రైవర్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, హామీల అమలుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# స్త్రీ విద్యకు ఆద్యురాలైన సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం - ప్రొఫెసర్ సి. కాశీం



**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, హనుమకొండలో సంఘ సేవకురాలు, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మరియు జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం హాజరై జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సి. కాశీం మాట్లాడుతూ, స్త్రీ విద్యకు ఆద్యురాలైన సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. నాటి సమాజాన్ని మార్చేందుకు, స్త్రీ విద్యా వ్యాప్తికి సావిత్రిబాయి పూలే కారకురాలైతే, ఆమెకు అండగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని వివరించారు. చదువు చైతన్యాన్ని కలిగిస్తుందని, ఆ చైతన్యం నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. పింగిళి కళాశాలలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెచ్ఓడీ గోరేటి అరుణ మాట్లాడుతూ, శాస్త్రీయ విద్య ద్వారానే సమాజం ఉన్నతిని సాధించగలదని, చదువు మానవ విలువలను నేర్పుతుందని అన్నారు. సావిత్రిబాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శమని స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా, సామాజిక సేవకురాలిగా సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహత్మ జ్యోతిరావు పూలే సహధర్మచారిణిగా ఆమె జీవితం భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు. కార్యక్రమ కన్వీనర్, చరిత్ర విభాగాధిపతి డా. కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని, ఆమె ఉపన్యాసాలు ప్రజల్లో చైతన్యం నింపాయని గుర్తు చేశారు. మహిళల విద్య, శ్రేయస్సు కోసం నిరంతరం పాటుబడిన ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. సోషల్ ఆక్టివిస్ట్ రమాదేవి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే నాటి సమాజంలో ఎదురైన అనేక ప్రతికూల పరిస్థితులను మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని భావితరాలకు బంగారు బాటలు వేసిన మహనీయురాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ముఖ్య అతిథులు ప్రొఫెసర్ సి. కాశీం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, కన్వీనర్ డా. కొలిపాక శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతిథులు, మహిళా అధ్యాపకులు, కళాశాల సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, సాంస్కృతిక విభాగం సమన్వయకర్తలు, అధ్యాపకులు, బోధన%-%బోధనేతర సిబ్బంది, వివిధ కళాశాలల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థిని శరణ్య సావిత్రిబాయి పూలేపై శ్రావ్యంగా పాడిన గీతం సభను రంజింపజేసింది. ఆ పాటకు తన్మయత్వం చెందిన ముఖ్య అతిథి గోరేటి అరుణ కూడా తన గొంతును కలిపి పాడటం అందరినీ ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

## హోంగార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : పట్నం మహేందర్ రెడ్డి



**హైద్రాబాద్, 3 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వం హోంగార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ శాసన పరిషత్తు 25వ సమావేశాల మూడో రోజు ప్రశ్నోత్తరాల అనంతరం జరిగిన ప్రత్యేక ప్రస్తావనలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ సమావేశానికి చైర్మన్‌గా గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 14,000 మంది హోంగార్డులు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ స్థాయి వరకు పోలీస్ సిబ్బందితో కలిసి హోంగార్డులు శాంతి భద్రతల పరిరక్షణలో ముందుండి పనిచేస్తున్నారని అన్నారు. వాస్తవానికి పోలీస్ శాఖలో క్షేత్రస్థాయిలో ఎక్కువగా%అ% శ్రమించేది హోంగార్డులేనని పేర్కొన్నారు. అయితే, ఇంత కష్టపడుతున్న హోంగార్డులు వేతనాలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సదుపాయాలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో ఎవరైనా మరణించినా సాయం అందక తీవ్ర కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. ఈ నేపథ్యంలో హోంగార్డులకు సంబంధించిన అన్ని సమస్యలను ప్రభుత్వం సమగ్రంగా పరిష్కరించాలని చైర్మన్ ద్వారా కోరుతున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర మంత్రి హజరుద్దీన్ హోంగార్డుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి నివేదిస్తానని హామీ ఇచ్చారు.

## వీర బాలల త్యాగాలు మరువలేనివి : కేయూ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి






**వరంగల్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ గోల్డెన్ జూబిలీ ఉత్సవాల్లో భాగంగా, డీన్%-%స్టూడెంట్ ఎఫైర్స్ మరియు సోషలజీ, సోషల్ వర్క్ విభాగాల ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో జాతీయ చైతన్యం, ధర్మ నిష్ఠను పెంపొందించాలనే లక్ష్యంతో "వీర్ బాల్ దివస్ %-% జాతి నిర్మాణం" అనే అంశంపై వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వీసీ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, వీర బాలుల త్యాగం, ధైర్యం, పరాక్రమం చరిత్రలో అజరామరంగా నిలిచాయని అన్నారు. నేటి తరాలు వీర బాలుల గాథను స్మరించుకోవడం ద్వారా ధర్మం, దేశం కోసం త్యాగం చేయాలనే స్ఫూర్తిని పొందాలని పిలుపునిచ్చారు. ప్రపంచ చరిత్రలో చిన్నపిల్లలను ఇంత నిర్దయగా హింసించిన సంఘటనలు అరుదని, అదే సమయంలో ఈ వీర బాలులు చూపిన అపూర్వ సాహసం మరే దేశ చరిత్రలోనూ కనిపించదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వి. రామచంద్రం (రిజిస్ట్రార్, కేయూ) విశిష్ట అతిథిగా, డాక్టర్ మమతా (ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్, యూనివర్సిటీ కాలేజ్) గౌరవ అతిథిగా పాల్గొన్నారు. అలాగే సర్దార్ జగ్బీర్ సింగ్ ఖల్సా (గ్రంథి, గురుద్వారా సాహెబ్) ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ముఖ్య వక్తగా మాట్లాడిన సర్దార్ జగ్బీర్ సింగ్ ఖల్సా, మొఘలుల అరాచక పాలనను ఎదిరించి ధర్మం కోసం ప్రాణత్యాగానికి వెనుకాడని ఫతే సింగ్ (5 సంవత్సరాలు), జొరావర్ సింగ్ (7 సంవత్సరాలు) వీరగాథను వివరించారు. చిన్నపిల్లలైనా సరే, దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ఈ బాల వీరులు ప్రపంచ చరిత్రలో అపూర్వ ఉదాహరణలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు, ప్రాణ భయానికి తలొగ్గకుండా ధర్మాన్ని కాపాడిన వారి త్యాగం నేటి తరాలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎం. స్వర్ణలత (హెడ్, సోషలజీ, సోషల్ వర్క్ విభాగం), ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి (డీన్, స్టూడెంట్ ఎఫైర్స్) సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివిధ కాలేజీలకు చెందిన 136 మంది విద్యార్థులు వ్యాస రచన, వక్తృత్వ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి బహుమతులు అందజేశారు.

## తెలుగు మహాసభలకు అంకురార్పణ

గుంటూరు,జనవరి3 (జై భీమ్ న్యూస్): మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పాల్గొననున్నారు.

## గత రెండేళ్లలో 576 మంది మావోయిస్టులు సరెండర్

మొదటి పేజీ తరువాయి

వివరించారు. ఇది మావోయిస్టు ఉద్యమానికి తీవ్ర ఎదురుదెబ్బగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మావోయిస్టు శ్రేణులకు గట్టి హెచ్చరికతో పాటు పిలుపునిచ్చారు. "మీ నాయకులే లొంగిపోయిన తర్వాత ఇంకా అడవుల్లో ఉండి ఏం లాభం లేదు. హింసను వీడి ప్రధాన సమాజ ప్రవాహంలోకి రావాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సరెండర్ విధానం కింద లొంగిపోయిన వారికి పునరావాసం, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం, భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయుధాలు, హింస వదిలి సామాజిక జీవనంలోకి వస్తే ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని డీజీపీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ, భద్రతా బలగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రజల సహకారంతో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతున్నాయని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది: పవన్ కల్యాణ్

### పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్

### రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న పవన్ కల్యాణ్

### పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ప్రసాదించిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఆయన అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పోటీ చేయడం మాత్రం అలవాటు చేసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని, విధానాలపైనే అని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే జనసేన రాజకీయాల్లో పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జన సైనికుడిపై ఉందని అన్నారు. వంద మైళ్ల దూరం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన సూచించారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కల్యాణ్ అన్నారు. కష్టకాలంలో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని ఆయన అన్నారు.

## రూ.35 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

### కూకట్‌పల్లిలో కబ్జాదారుల నుంచి 3 వేల గజాల భూమిని కాపాడిన హైడ్రా

### స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు

### రెండు పార్కుల చుట్టూ ఫెన్సింగ్, బోర్డుల ఏర్పాటు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో కబ్జాకు గురైన సుమారు రూ. 35 కోట్ల విలువైన పార్కు స్థలాలను హైడ్రా అధికారులు కాపాడారు. మొత్తం 3 వేల గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్కుల స్థలాలను శనివారం స్వాధీనం చేసుకుని, వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి భాగ్యనగర్ ఫేజ్%-%3 కాలనీలోని పార్కులు ఆక్రమణకు గురయ్యాయని అక్కడి సంక్షేమ సంఘం సభ్యులు 'ప్రజావాణి'లో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలను నిర్ధారించుకున్న తర్వాత ఈ చర్యలు చేపట్టారు. సర్వే నంబర్లు 197, 200 పరిధిలో 1987లో హుడా అనుమతితో భాగ్యనగర్ ఫేజ్-3 లేఅవుట్ ఏర్పడింది. ఇందులో రెండు స్థలాలను పార్కుల కోసం కేటాయించారు. అయితే, 2 వేల గజాల పార్కులో సగం స్థలం, ఎకరం విస్తీర్ణంలోని మరో పార్కులో వెయ్యి గజాల స్థలం కబ్జాకు గురైనట్లు అధికారులు తమ నివేదికలో గుర్తించారు. ఈ నివేదిక ఆధారంగా కమిషనర్ ఆదేశాలతో శనివారం ఆక్రమణలను తొలగించారు. ఖాళీ చేయించిన స్థలంలో 'హైడ్రా' బోర్డులను ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించారు. తమ కాలనీలోని విలువైన పార్కు స్థలాలను కాపాడినందుకు స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

అనంతపురం,జనవరి3 (జై భీమ్ న్యూస్): అతివేగం ఇద్దరిని బలిగొంది. మడకశిర మండలంలోని అగ్రంపల్లి సమీపాన గురువారం అర్ధరాత్రి ఎన్‌హెచ్ 544 ఈ జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో అతివేగంతో ఢీకొట్టడంతో డ్రైవర్లు మహమ్మద్ రఫీక్ (32), రఘురామ్(19) దుర్మరణం చెందారు. రెండువాహనాలు నుజ్జయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం ప్రాంతానికి చెందిన రఘురామ్ బొలెరో వాహనంలో గుడిబండ సంత నుంచి హిందూపురానికి పశువులను తీసుకెళ్లాడు. అక్కడ దించేసి తిరుగు ప్రయాణమయ్యాడు. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన మహమ్మద్ రఫీక్ వ్యాన్‌లో పెనుకొండ సమీపంలోని కియ పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని పుణెకి తీసుకెళ్లాడు. అక్కడ దించేసి కియకి తిరుగి వస్తున్నాడు. అగ్రంపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వెళ్లి ఢీకొంది. ఇరు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనంలోని భువనేశ్వర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రఘురామ్ తండ్రి శివానంద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘురామ్‌కు వివాహం కాలేదు. మహమ్మద్ రఫీక్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

## కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

జగిత్యాల,జనవరి3 (జై భీమ్ న్యూస్): కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మహిళా ఉద్యోగినుల కృషి విశ్వవిద్యాలయ అభివృద్ధికి మూలస్తంభం

**కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి**



**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

మహిళా ఉద్యోగినులు తమ సంపూర్ణ శక్తి, సామర్థ్యాలను విశ్వవిద్యాలయ అభివృద్ధిలో సమర్థవంతంగా వినియోగిస్తున్నారని కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో, సంచాలకులు డాక్టర్ బి. దీపా జ్యోతి అధ్యక్షతన శనివారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయినుల దినోత్సవ వేడుకలను ఆయన, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని, ఆమె చేసిన త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు. మహిళల కృషి సమాజ నిర్మాణంలో కీలకమని, వ్యక్తిత్వ వికాసంలో తల్లి తొలి గురువని అన్నారు. తరగతి గది నిర్వహణలో ఉపాధ్యాయుడు%–%ఉపాధ్యాయిని మధ్య సున్నితమైన కానీ ప్రభావవంతమైన తేడా ఉంటుందని పేర్కొన్నారు. ఆనాటి పరిస్థితుల్లో మహిళా విద్య ద్వారానే సాధికారత సాధ్యమని గుర్తించిన దూరదృష్టి గల మార్గదర్శి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. నేటి మహిళా స్ఫూర్తికి ఆమెనే నాంది పలికారన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, మహిళలు మానసికంగా, భావోద్వేగపరంగా ఎంతో బలమైనవారని అన్నారు. నేటి సమాజంలో పురుషులు మహిళలకు సహకరిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. మైత్రి, గార్గి వంటి మహనీయ మహిళలను అందించిన దేశం భారతదేశమని, అదే కోవకు చెందిన మహిళామూర్తి సావిత్రిబాయి పూలే అని చెప్పారు. జ్ఞానం కలిగిన మహిళతోనే గొప్ప సమాజం నిర్మితమవుతుందని స్పష్టం చేశారు. వివక్ష, అణిచివేత ఉన్న కాలంలో మహిళా విద్య ద్వారా చైతన్యం నింపిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. నేటి మహిళలు సాంకేతికతను అత్యుత్తమంగా వినియోగించుకోవాలని సూచించారు. అడ్డంకులను అధిగమించినప్పుడే విజయం సాధ్యమని, లోపాలను సరిదిద్దుకుంటూ క్షమాగుణంతో ముందుకు సాగాలని అన్నారు. బాలిక విద్య వల్ల సమాజంలో గణనీయమైన మార్పులు వచ్చాయని, విద్యార్థుల్లో ప్రేరణ కోసం 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మమత మాట్లాడుతూ, 21వ శతాబ్దపు మహిళ ఎంతో బలమైనదని అన్నారు. పాలక మండలి సభ్యురాలు బి. సుకుమారి మాట్లాడుతూ సంస్కరణలకు ఆద్యులు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. డాక్టర్ బి. రమ మహిళ బాధ్యతతో పాటు ఆమె శక్తి అపారమని అన్నారు. బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ ఈ శతాబ్దంలో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ బి. దీపా జ్యోతి మాట్లాడుతూ, "జ్ఞానం అత్యంత శక్తివంతమైన ఆయుధం, మహిళలో ఆత్మవిశ్వాసమే సామాజిక సాధికారతకు సాధనం" అని అన్నారు. ఈ సత్యాన్ని తన జీవితంతో నిరూపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ధైర్యవంతమైన సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. బాలికలకు, అణగారిన వర్గాలకు విద్య నేరంగా భావించిన కాలంలో ఆమె భయాన్ని కాదు ధైర్యాన్ని ఎన్నుకొని, జ్ఞానాన్ని ఆయుధంగా, ఆత్మవిశ్వాసాన్ని బలంగా చేసుకొని విద్యా ద్వారాలను మూసివేయబడిన వారికి తెరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్)**



**హన్మకొండ, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఎస్.డి.ఎల్.సి.ఈ ప్రాంగణంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన కుమ్మరి శ్రీనాథ్ మాదిగ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్య కోసం, కుల వివక్షకు, పితృస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన మహోన్నత సంఘ సంస్కర్త అని కొనియాడారు. బాలికల కోసం పాఠశాలలు స్థాపించి, అణచివేతకు ఎదురొడ్డి నిలబడి సమాజంలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికారన్నారు. "అజ్ఞానమే మన ఏకైక శత్రువు%ా% దానిని విద్యతో అంతం చేయడమే మన లక్ష్యం" అనే ఆమె సందేశం నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే చేసిన పోరాటాల ఫలితంగానే నేడు లక్షలాది మంది మహిళలు విద్యను అభ్యసిస్తూ అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ఆమె ఆలోచనలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరింత ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధికార ప్రతినిధి రానా ప్రతాప్, ఉపాధ్యక్షులు తిలక్, మహిళా నాయకురాలు అర్చన, నిహారిక, అమూల్య, సంధ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ఏసీబీ దాడి

**లంచం తీసుకుంటూ ఫారెస్ట్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత**



**కొత్తగూడెం, 3 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కొత్తగూడెంలో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు శుక్రవారం సంచలన దాడి నిర్వహించారు. తెలంగాణ అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ట్రాప్‌లో టీఎఫ్‌డీసీ ప్లాంటేషన్ మేనేజర్ (ఫారెస్ట్ రేంజ్ అధికారి) తాడి రాజేందర్ మరియు ఆయన పై అధికారి డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల ప్రకారం, కాంట్రాక్టర్ నుంచి జామయిల్ కట్ చేసిన బిల్లులు చెల్లించేందుకు ఈ అధికారులు భారీ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 32,000 టన్నుల పనులకు సంబంధించి ప్రభుత్వం టన్నుకు రూ.750 చెల్లిస్తుండగా, అధికారులు టన్నుకు రూ.150 లంచం కోరారు. చర్చల అనంతరం టన్నుకు రూ.90కి బేరం కుదిరినట్లు సమాచారం. మొదటి యూనిట్‌లో 3,900 టన్నుల కటింగ్ పనులకు బిల్లులు చేయించేందుకు రూ.3,51,000 లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు ట్రాప్ నిర్వహించి ఇద్దరినీ పట్టుకున్నారు. ఈ ఘటనతో అటవీ శాఖ వర్గాల్లో కలకలం రేగింది. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులపై అవినీతి నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని అధికారులు తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వేడుకలు



**జై భీమ్ న్యూస్ (చెన్నూరు)**

చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలం షేట్పల్లి గ్రామపంచాయతీలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మంత్రి గోపీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపీకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల విద్యకు మార్గం చూపిన మహనీయురాలని గుర్తు చేశారు.అమ్మాయిలు చదువుకోవాలి, బలంగా ఎదగాలి అనే సంకల్పంతో ఆమె చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. నేటి సమాజంలో మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే ఆలోచనలు ఎంతో దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. తరువాత పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, మహిళలు, యువకులు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

## సైదాపూర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ

**మహిళలకు ప్రభుత్వ ప్రాధాన్యత స్పష్టం : సర్పంచ్ మునిగంటి స్వప్న-సంతోష్**





**సైదాపూర్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సైదాపూర్ గ్రామ పంచాయతీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న%–%సంతోష్ గార్ల ఆధ్వర్యంలో విజయవంతంగా చేపట్టారు. పండుగ శోభను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సృజనాత్మకతను, కళా ప్రతిభను ప్రదర్శించారు. రంగురంగుల ముగ్గులతో సైదాపూర్ గ్రామం కళకళలాడింది. ఈ సందర్భంగా సర్పంచ్ మునిగంటి స్వప్న%–%సంతోష్ మాట్లాడుతూ, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆయన, మహిళల సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. అందులో భాగంగానే మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యం, ఇందిరా క్యాంటీన్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. భవిష్యత్తులో మహిళలను ఆర్థికంగా మరింత బలపరిచి, స్వయం ఉపాధి అవకాశాల ద్వారా కోటీశ్వరులుగా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరినీ సర్పంచ్ అభినందిస్తూ, ఉత్తమంగా ముగ్గులు వేసిన వారిని%ు% విజేతలుగా ప్రకటించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి బోల్ల కల్పనకు, రెండో బహుమతి నెల్లి రోజాకు, మూడో బహుమతి అనగోని సంధ్యారాణికి, నాలుగో బహుమతి అనగోని స్వాతికి, ఐదవ బహుమతి తొగరి జ్యోతి, నెల్లి రజితలకు అందజేశారు. విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు, పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకూ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం మహిళల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని గ్రామస్తులు ప్రశంసించారు. అదేవిధంగా, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీన సైదాపూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలకు అన్ని గ్రామాల నుంచి మొదటి ఐదుగురు మహిళా విజేతలు తప్పనిసరిగా పాల్గొనాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీడీవో యాదగిరి, ఎస్సై కొప్పుల స్వాతి, సర్పంచ్ స్వప్న%–%సంతోష్, ఉపసర్పంచ్ గోపగోని నవీన్, గ్రామ వార్డు సభ్యులు, అధికారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

## క్షయ వ్యాధి లక్షణాలు కనిపించగానే పరీక్షలు చేయించుకోవాలి

**జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**



**వరంగల్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ నేడు (డిటిసిఓ) జిల్లా క్షయ నియంత్రణ పరీక్షల కేంద్రం, ఎంజీఎం హాస్పిటల్, వరంగల్‌లో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ చికిత్స పొందుతున్న క్షయ వ్యాధిగ్రస్తులతో మాట్లాడి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షయ (టీబీ) వ్యాధి అంటువ్యాధి అని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు రావడం, రాత్రిపూట చలి జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, తెమడలో రక్తం రావడం, నీరసంగా ఉండడం, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎంజీఎం, సీకేఎం, వర్ధన్నపేట, నర్సంపేట ప్రభుత్వ దవాఖానాల్లో ట్రూ నాట్ టెస్ట్, సీబీ నాట్ టెస్ట్ వంటి ఆధునిక పరీక్షల ద్వారా క్షయ వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయినట్లయితే, ప్రభుత్వ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉచితంగా ప్రతి నెల మందులు అందిస్తారని స్పష్టం చేశారు. అలాగే, వైద్య సిబ్బంది సూచించిన విధంగా మందులు క్రమం తప్పకుండా వాడటంతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని వివరించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు నిశ్చయ్ పోషణ యోజన కింద ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం కూడా అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు క్షయ వ్యాధిని అంతం చేయడంలో తమ వంతు బాధ్యతగా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు దగ్గిన లేదా తుమ్మిన ప్రతిసారి నోటికి రుమాలు లేదా మాస్క్ ధరించాలని, లేదా మోచేతి భాగంతో నోటిని కప్పుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రదేశాల్లో ఉండాలని సూచించారు. వరంగల్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పనిచేయాలని ఈదురు అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుభాషిణి (ఎస్‌టిఎస్), రంజిత్, శ్రీధర్ (ఎస్‌టిఎల్‌ఎస్), ధర్మరాజు (ఫార్మసిస్ట్), వేణుగోపాల్ (ల్యాబ్ టెక్నీషియన్), సంకీర్త, మాధవి, నరేష్, అశోక్‌తో పాటు క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## అమరావతిలో మంత్రులు, ఐఏఎస్, జడ్జిల నివాసాలు

**పూర్తి కావచ్చాయని ప్రకటించిన మంత్రి నారాయణ**

**అమరావతి,జనవరి3 (జై భీమ్ న్యూస్):**

అమరావతి క్యాపిటల్ సిటీలో నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ప్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశకు చేరాయని చెప్పారు. 500 నివాస సముదాయాలను మినహా, మిగతా భవనాలు మార్చి ముగింపు వరకు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని భవనాలు పూర్తైన తర్వాత జీఏడీకి హ్యాండ్ ఓవర్ చేస్తామని.. వారు కేటాయిస్తారని మంత్రి తెలిపారు. అలాగే అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ వచ్చే బుధవారం (జనవరి 7) ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంకా 4.5 ఎకరాలు భూమి రావాల్సి ఉందని, ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఘనంగా మూసిపెట్ల నరేందర్ స్వామి జన్మదిన వేడుకలు

**మచ్చలేని మహామనిషి నరేందర్ స్వామి**

**వరంగల్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం ఉర్సు దర్గా 40వ డివిజన్‌లో మూసిపెట్ల నరేందర్ స్వామి జన్మదినాన్ని ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ సుపరిచితుడైన నరేందర్ స్వామి మచ్చలేని మహామనిషిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి. తన అనుభవాలను పది మందికి పంచుతూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి మంచి%-%చెడులను విచారిస్తూ సలహాలు, సూచనలు అందించిన నరేందర్ స్వామి సామాజిక సేవలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యంతో గత ఏడాది అక్టోబర్ 29న ఆయన పరమపదించగా, ఆ వార్తతో ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. ఎంతోమంది పుట్టే ఈ భారతావనిలో కొందరి జీవితాలే చరితార్థమవుతాయిబీ చరిత్రలో తమకంటూ ఒక పేజీని సువర్ణాక్షరాలతో లిఖించుకునే అవకాశం అతి కొద్దిమందికే దక్కుతుంది. ఆ కోవలో నరేందర్ స్వామి ఒకరని ఆయన అభిమానులు పేర్కొన్నారు. శనివారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని, ఉర్సు దర్గా ఆటోస్టాండ్ సమీపంలోని అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన చేసిన సేవలను, సమాజానికి అందించిన మేలును గుర్తు చేసుకుంటూ అభిమానులు భావోద్వేగానికి లోనయ్యారు. చిన్నతనంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని, అనేక ఒడిదుడుకులను అధిగమించి, తాను నేర్చుకున్న జీవిత పాఠాలను ఇతరులకు బోధిస్తూ ఎంతోమందిని చైతన్యవంతులను చేసిన ఘనత నరేందర్ స్వామిదని వక్తలు కొనియాడారు. భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన జన్మదినాన్ని జరుపుకుంటూ "తరానికి ఒక్కరు, యుగానికి ఒక్కరు", "మీ జ్ఞాపకాల నీడలో మీ అభిమాన మిత్రులు" అంటూ నినాదాలు చేస్తూ నరేందర్ స్వామిని స్మరించుకున్నారు. అనంతరం



బాటసారులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చీర వైష్ణవి, భరత్ కుమార్, మూసిపెట్ల వెంకటగిరిధర్, చీర అశోక్, పోతరాజు రాజకుమార్, కనుకుంట్ల హరిప్రసాద్, గజ్జల చంద్రమోహన్‌తో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలి

**ఆర్.టి.ఈ చట్టంపై సుప్రీంకోర్టు తీర్పు పునఃసమీక్షించాలి : హాసన్ షేక్**

**హైద్రాబాద్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



AABAAD PARTY
e-mail : aabaadeeaawaaz@gmail.com
H NO : 4-1/2, SCB Nagar Ramavaram, Kothagudem, Telangana 507118
Hassan Shaik
State President
Cell : 8125919108
8096677448

dt: 02-01-2026

To
Shri Narendra Modi
Hon'ble Prime minister of India
Lok Kalyan Marg
New Delhi .110011

Subject: mercy appeal seeking kind intervention on humanitarian ground regarding implementation of the honorable supreme court judgement dated 1-9 -2025 mandating TET for serving teachers reg.

Respected Prime Minister

Representing lacks of primary and upper primary teachers across the country most respectfully submit this Mercy Appeal for your kind and compassionate intervention

At the outset humble convey our deep respect and admiration for your exemplary leadership and unwavering commitment to the Welfare of the poor marginalized and working sections of our society

The judgement of the Hon'ble Supreme court dated 1-9- 2025 which manage that all serving teachers must pass the Teacher Eligibility Test with in a stipulated period to continue in service and for promotion failing which compulsory retirement has been prescribed while teachers with less than 5 years of service have been granted Limited exemption the judgement has nonetheless caused wide spread anxiety, distress, and insecurity among lakhs of serving teachers.

It is respectfully submitted that these teachers were appointed through valid, merit based recruitment process in accordance with the service rules prevailing at the time of appointment when TET was not prescribed qualification imposing a new eligibility condition retrospectively especially upon senior teachers aged between 40 to 55 years, raises serious humanitarian, practical and equity related concerns.

The TET was conceived as an entry level Eligibility Test not as a tool to assess the competence or classroom performance of experienced teachers who have devoted decades to nation building often under difficult circumstances and in rural remote and socio- economically challenged regions.

The rule that teachers who joined service even before the RTE Act was enacted must also write the TET exam again is ridiculous when a law is made it should be implemented from that time onwards and it is not reasonable to say that it will be implemented even before that

The AABAAD PARTY demands that the condition that teachers who joined service before the RTE Act must pass the TET exam should be removed.

Therefore, we request that you as the prime minister of India take appropriate action to ensure that senior teachers are not harmed and that the supreme court's verdict is reviewed

Thanking You

Yours sincerely
President
AABAAD PARTY

ఆర్.టి.ఈ (రైట్ టు ఎడ్యుకేషన్) చట్టం అమలుకు ముందే ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన సీనియర్ ఉపాధ్యాయులకు ఎలాంటి నష్టం కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని హాసన్ షేక్, ఆబాద్ పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్.టి.ఈ చట్టం రూపొందించకముందే ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులకు కూడా టెట్ (టెట్) తప్పనిసరి చేస్తూ, అందులో ఉత్తీర్ణత సాధించకపోతే ఉద్యోగాలు కోల్పోవాల్సిందేనని చెప్పడం సహేతుకం కాదని స్పష్టం చేశారు. సుమారు 20%-%25 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న వారిని ఈ విధంగా బలవంతంగా వేధించడం, మానసికంగా కృంగదీయడం తగదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. చట్టం రూపొందిన నాటినుంచే అమలు చేయడం సర్వసాధారణమని, కానీ చట్టం రాకముందే ఉద్యోగాల్లో ఉన్న వారిపై కూడా అదే నిబంధనలు వర్తింపజేయడం అన్యాయమని అన్నారు. ఈ సందర్భంలో ఆయన ఉదాహరణగా మాట్లాడుతూ, "1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 2047 నుంచే అది అమల్లోకి వస్తుందని బ్రిటిష్ వారు చెబితే భారత ప్రజలు ఊరుకుంటారా?" అని ప్రశ్నించారు. అందుకే ఆర్.టి.ఈ చట్టం అమలుకు ముందు ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులందరికీ న్యాయం జరిగేంతవరకు వారి తరఫున ముందుండి పోరాడేందుకు ఆబాద్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై తక్షణ న్యాయం జరిగేలా భారత రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, తెలంగాణ ముఖ్యమంత్రికి లేఖలు రాసినట్లు తెలిపారు. త్వరలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా ఇదే విషయమై లేఖలు పంపనున్నట్లు వెల్లడించారు. సీనియర్ ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆర్.టి.ఈ %-% టెట్ అంశంపై ప్రభుత్వం మానవీయ దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని ఆబాద్ పార్టీ మరోసారి డిమాండ్ చేసింది.

# హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్

**విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సదుపాయాలపై విస్తృతంగా ఆరా**

**ఖిలావరంగల్, 3 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



ఖిలావరంగల్ మండలం మామునూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను మండల ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతి, భోజన సదుపాయాల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించడమే లక్ష్యంగా ఈ తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా ఎమ్మార్వో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం నాణ్యత, పరిమాణం, సమయపాలన వంటి అంశాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. భోజనం విషయంలో గానీ, వసతి లేదా ఇతర సదుపాయాల విషయంలో గానీ ఎలాంటి సమస్యలు, ఫిర్యాదులు ఉన్నా నేరుగా తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, చదువుకు అనుకూల వాతావరణం కల్పించడం ప్రభుత్వ హాస్టళ్ల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే హాస్టల్ వార్డెన్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మార్వో, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వంటగది పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, నివాస గదుల శుభ్రత, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలు డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం అందేలా భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీతో విద్యార్థుల్లో భరోసా పెరిగిందని, అధికారుల పర్యవేక్షణ కొనసాగితే హాస్టళ్లలో సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చౌటుప్పల్:జై భీమ్ న్యూస్**



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములో గ్రామపంచాయతీ దగ్గర శనివారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం మరియు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషికి గాను ప్రతి జనవరి 3న వారి సేవలు గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలను జరుపుకుంటున్నామని అన్నారు బాల్య వివాహాల నిషేధానికి వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ సతి సహగమనానికి వ్యతిరేకంగా పోరాడిన సావిత్రిబాయి పూలే జీవితాన్ని మరువకూడదని అన్నార. ఆనాడు మహిళల పట్ల సమాజం యొక్క కట్టుబాట్లు అలసివేత నిరక్షరాస్యత అసమానతలకు వ్యతిరేకంగా తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో సామాజిక ఉద్యమం చేసిన దీరవనిత బాలికల విద్య కొరకు భారతదేశంలో మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఎమ్మార్పిఎస్ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ విహెచ్పిస్ మండల అధ్యక్షులు గడ్డం ప్రభాకర్ ఏమ్మార్పిఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కుంటి గణేష్ మాదిగ,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొమ్మ అనిల్ వార్డు సభ్యులు 7,8,9,ఊదరి రమేష్, బొమ్మ శ్వేత కిషోర్ ,బొమ్మ అమరావతి లింగస్వామి మరియు గ్రామ యువత బొమ్మ వంశీ, అజయ్, సాలయ్య బిక్షపతి మల్లేష్,జగన్ మల్లేష్,వడ్డేపల్లి పరమేష్ చింతకింది మహేష్, కుంటి అజయ్,పూజారి, చీమకండ్ల శివ ఏచూరి అనిల్, అజయ్,గడ్డం శివ మల్కాపురం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అందకారంలో ఉన్న జాతులకు విద్యా జ్యోతి వెలిగించిన మాత సావిత్రిబాయి పూలే

**డీబీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 195వ జయంతి వేడుకలు**

**అంటరానితనం, కట్టు బానిసత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ధీరవనిత: చుంచు రాజేందర్**

**హసన్‌పర్తి, 3 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

అందకారంలో ఉన్న జాతులకు విప్లవాత్మక విద్యా జ్యోతి వెలిగించిన సంఘ సంస్కర్త, అంటరానితనం%-%కట్టు బానిసత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం డీబీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా హసన్‌పర్తి మండలం దేవన్నపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, ప్రభుత్వ పాఠశాలలో, అలాగే హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో పూలే పుణ్యదంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ, జనవరి 3ను భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే చేసిన అపూర్వ సేవలేనని అన్నారు. దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, బాలికల కోసం తొలి పాఠశాలలను స్థాపించి, సమాజంలోని కట్టుబాట్లు%-%మనువాద సంప్రదాయాలు%-%ఆధిపత్యవర్గాల్ని ధిక్కరించి విద్యా ఉద్యమానికి నాంది పలికారన్నారు. 1848 మే 12న బహుజనుల కోసం తొలి పాఠశాల ప్రారంభించి, భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 1848 జనవరి 1న పుణేలో బాలికల పాఠశాల స్థాపించారని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణిగా, మహిళా విముక్తి విద్య ద్వారానే సాధ్యమని నమ్మి ఉద్యమించారన్నారు. శూద్రులు, అణగారిన వర్గాలు, మహిళల సకల హక్కుల కోసం పూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేశారని కొనియాడారు. మహారాష్ట్ర సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి రైతు కుటుంబానికి చెందినవారని, కేవలం నాలుగేళ్ల వ్యవధిలో గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలు స్థాపించి ఉచిత విద్య అందించారని పేర్కొన్నారు. 18 ఏళ్ల వయస్సులోనే విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి, జీవితకాలంలో 52 పాఠశాలలు స్థాపించారని, ఆధిపత్య కులాల నుంచి ఎదురైన దాడులు%-%అవమానాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు. జెండర్ సమస్యలు, కుల%-%పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించి "మహిళా హక్కులే మానవ హక్కులు" అనే భావనను ముందుకు తెచ్చారని అన్నారు. 1873లో భర్త మహాత్మా పూలేతో కలిసి సత్యశోధక్ సమాజ్ స్థాపించి బాల్యవివాహాలు, మూడనమ్మకాలు, సతీసహగమనం



వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం బలమైన ఉద్యమం నడిపారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించినందుకు డీబీఎఫ్ రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ డా. మంద వీరస్వామి, డీబీఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, దళిత ఉద్యమ నాయకులు చుంచు విజేందర్, యాదవ కుల సంఘం నాయకులు ఆవుల రాజేంద్ర ప్రసాద్, రజక సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పోలేపల్లి రాజు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సూరం వాసుదేవరెడ్డి, డీబీఎఫ్ 65వ డివిజన్ అధ్యక్షుడు ఇసంపల్లి కిరణ్, అలాగే సుందర్, కిరణ్, రమేష్, శ్రీధర్, కుమార్, వెంకటయ్య, ప్రమీళ, సుగుణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**జనవరి 3 నుంచి 9వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రచార జాతకు మద్దతు ఇవ్వాలి**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్**

**మంచిర్యాల, 3 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

శతజయంతి ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రచార జాతను తాండూర్ మండలం ఐబీలోని పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ముందుగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కలవేన శంకర్ జెండా ఊపి ప్రచార జాతను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం, "దున్నే వాడికే భూమి" నినాదంతో భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటం చేసిన పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ విముక్తికి బాటలు వేశారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి హక్కులు



సాధించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని అన్నారు. జనవరి 3 నుంచి 9వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే ప్రచార జాతను విజయవంతం చేసి, జనవరి 18న ఖమ్మంలో జరిగే శతజయంతి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రచార జాతకు నాయకత్వం వహిస్తున్న జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, ఇప్పకాయల లింగయ్య, కే. వీరభద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాస్, చిప్ప నర్సయ్య, జిల్లా సమితి సభ్యులు సాలిగామ సంతోష్, బొంతల లక్ష్మీనారాయణ, ఆడెపు రాజమౌళి, గుండా చంద్ర మాణిక్యం, భయ్యా మొగిలి, కొంకల రాజేష్, వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, కామెర దుర్గరాజ్, తాండూర్ మండల నాయకులు ప్రహ్లాద్, వాసాల నాగరాజ్, సీపీఐ నాయకులు అక్కపెల్లి బాపు, దాసరి లక్ష్మి, తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మనం చీరలు కడతాం... లండన్‌లో షార్ట్స్ వేస్తారు: దుస్తులపై నటి రోహిణి

**పిల్లలు తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించాలని తల్లిదండ్రులకు సూచన**
**డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలన్న రోహిణి**
**మన అలవాట్లను మన పిల్లలకు మనమే చెప్పాలన్న రోహిణి**

మన దేశంలో చీరలు కట్టుకోవడం, లండన్‌లో షార్ట్స్, స్కర్ట్స్ వేసుకోవడం ఆయా ప్రాంతాల అలవాట్లని ప్రముఖ సినీ నటి రోహిణి అన్నారు. ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పిల్లలు తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఉందని చెప్పారు. పిల్లలు డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. ప్రస్తుతం సమాజంలో యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వాటి నియంత్రణకు పోలీసులు, అధికారులు కృషి చేస్తున్నప్పటికీ, ప్రజలు కూడా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. పిల్లలను మంచి దారిలో నడిపించాలని సూచించారు. స్నేహితుల కోసం లేదా ఇతర కారణాల వల్ల చెడు అలవాట్లు చేసుకోవద్దని తల్లిదండ్రులు పిల్లలకు చెప్పాలన్నారు. పిల్లల్లో మార్పులు కనిపిస్తే, వారితో మాట్లాడి అన్ని విషయాలు వివరించాలని సూచించారు. ఇక్కడ చీరలు కట్టుకోవడం మన అలవాటు అని, విదేశాల్లో స్కర్ట్స్ వేసుకుంటారని, ఎవరి అలవాట్లు వారికి ఉంటాయని రోహిణి తెలిపారు. మన అలవాట్లను మనం పిల్లలకు నేర్పించాలని, ఇదే విషయాన్ని తన కుమారుడికి చెబుతుంటానని ఆమె వెల్లడించారు. చెడు అలవాట్ల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు తెలియజేయాలని సూచించారు. క్లిష్ట సమయంలో మనం ఇచ్చే సలహాలు వారికి ఉపయోగపడతాయని అన్నారు. పిల్లలు విన్నా వినకపోయినా, మనం చెప్పాల్సింది చెప్పాలని సూచించారు. రాబోయే తరాలు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు కూతుళ్లకు, కుమారులకు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పాలన్నారు. అలాగే, కుటుంబంలో అందరూ కలిసి పనిచేయాలని తల్లి కూతురికి, కొడుకుకు చెప్పాలని సూచించారు. ప్రతి మహిళ చదువుకోవడం ముఖ్యమని, సమాజాన్ని సరిదిద్దే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని ఆమె అన్నారు. మహిళలు పుట్టుకతోనే శ్రామికులని రోహిణి వ్యాఖ్యానించారు. వంట ఎవరైనా చేయగలరని, కాబట్టి అబ్బాయిలకు కూడా అన్ని పనులు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అందరూ చదువుకోవాలని, సమానత్వంతో కూడిన సమాజం రావాలని ఆమె ఆకాంక్షించారు.

# హెూటల్‌లో హాలీవుడ్ నటుడు టామీ లీ జోన్స్ కుమార్తె విక్టోరియా అనుమానాస్పద మృతి

**శాన్‌ఫ్రాన్సిస్కోలోని లగ్జరీ హెూటల్ 14వ అంతస్తులో విక్టోరియా జోన్స్ మృతదేహం గుర్తింపు**
**ఘటనా స్థలంలో లభించని డ్రగ్స్, ఆత్మహత్యకు సంబంధించిన ఆధారాలు**
**గతేడాది కాలంలో మూడుసార్లు పలు కేసుల్లో అరెస్టయిన విక్టోరియా**
**'మెన్ ఇన్ బ్లాక్ 2' వంటి చిత్రాల్లో తండ్రితో కలిసి నటించిన విక్టోరియా**

హాలీవుడ్ ప్రముఖ నటుడు, ఆస్కార్ విజేత టామీ లీ జోన్స్ కుమార్తె విక్టోరియా జోన్స్ శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక హెూటల్‌లో మరణించారు. నగరం సమీపంలోని నోబ్ హిల్ ప్రాంతంలో ఉన్న విలాసవంతమైన ఫెయిర్‌మాంట్ హెూటల్ 14వ అంతస్తులో గురువారం తెల్లవారుజామున ఆమె అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని ఒక అతిథి గమనించారు. హెూటల్ సిబ్బంది వెంటనే స్పందించి ఆమెకు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో అక్కడికి చేరుకున్న పారామెడికల్ సిబ్బంది ఆమె మరణించినట్లు ధ్రువీకరించారు. ప్రాథమిక విచారణ ప్రకారం.. ఈ మరణంలో ఎలాంటి కుట్ర లేదని శాన్‌ఫ్రాన్సిస్కో పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో డ్రగ్స్ వాడినట్లు లేదా ఆత్మహత్య చేసుకున్నట్లు ఎటువంటి ఆనవాళ్లు కనిపించలేదు. అయితే, ఆమె ఆ హెూటల్‌లో గెస్ట్‌గా ఉన్నారా? అసలు 14వ అంతస్తుకు ఎలా చేరుకున్నారు? అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఆమె మరణానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకోవడానికి మెడికల్ ఎగ్జామినర్ విచారణ జరుపుతున్నారు. విక్టోరియా జోన్స్ గతంలో తన తండ్రితో కలిసి 'మెన్ ఇన్ బ్లాక్ %××%', 'వన్ ట్రీ హిల్' వంటి చిత్రాల్లో నటించారు. అయితే, కొంతకాలంగా ఆమె వివాదాల్లో చిక్కుకున్నారు. గడిచిన ఏడాది కాలంలోనే మాదక ద్రవ్యాల వినియోగం, అధికారులను అడ్డుకోవడం, గృహ హింస వంటి ఆరోపణలపై మూడుసార్లు ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. టామీ లీ జోన్స్ మొదటి భార్య కింబర్లీ క్లోలీకి విక్టోరియా జన్మించారు.






# అఖిల్ అక్కినేని 'లెనిన్' మూవీలో 'భారతి'గా భాగ్యశ్రీ బోర్సే...

అక్కినేని అఖిల్ హీరోగా, మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ కీలకమైన అప్డేట్ ఇచ్చారు. ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆమె 'భారతి' అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు. నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ పోస్టర్‌ను పంచుకుంది. "లెనిన్ ప్రేమ.. భారతిని పరిచయం చేస్తున్నాం" అనే క్యాప్షన్‌తో పోస్టర్‌ను రిలీజ్ చేసింది. అంతేకాకుండా, సినిమా నుంచి మొదటి సింగిల్‌ను జనవరి 5న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ పోస్టర్ ద్వారా 2026 వేసవిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది. నిజానికి ఈ సినిమాలో కథానాయికగా మొదట శ్రీలీలను ఎంపిక చేశారు. అయితే, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారు. గతంలో అఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. 'యుద్ధం కంటే హింసాత్మకమైనది ప్రేమలో లేదు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి అక్కినేని నాగార్జున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, నవీన్ కుమార్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM